Regd. No. H/NL 18

ఏడుప్రతి 50 పైసలు

శుక్రవారం 14-4-1978

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 15

విద్యార్థులు
తమ సర్టిఫికేట్లను, డేట్ ఆఫ్ బర్త్
కాండక్టు సర్టిఫికేట్లు కాపీలు తీయించి,
పరీక్షలాంపాటు పదిలపరచుకునే
సదవకాశం.
జెరాక్స్ (ఫోటోస్టెట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
డి. సి. హరిబాబు
ఫోన్ : 649
16/269, టౌన్ హాలు గడ్డ వారి వీధి
రాధా థియేటర్ ఎదుట - నెల్లూరు




# కొత్తగా దూరినవారికి మంత్రిపదవులిస్తే....

మా హైదరాబాదు ప్రత్యేక విలేఖరి

ఆంధ్ర ప్రాంతానికి చెందిన నలుగురు స్టేట్ మంత్రులను క్యాబినెట్ మంత్రులుగా ప్రమోట్ చెయ్యడంతో మంత్రివర్గ పునర్నిర్మాణం ప్రహసనాన్ని ముక్తసరిగా ముగించారు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి. ఈ పునర్నిర్మాణంతో ఆంధ్ర ప్రాంతీయులకు మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం లేదన్న అసంతృప్తి తీరుస్తే భావించవచ్చు. మంత్రివర్గంలో మరింకేమైనా మార్పులు చేర్పులు చేద్దాయితే, అవి త్వరలో జరగవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. అప్పటికి వాసం, వెంకటస్వామిగార్ల విషయం కూడా తేలిపోతుంది.

వాళ్ళిద్దరు మంత్రిపదవులకు రాజీనామాలిచ్చి లోక్‌సభలో కొనసాగడమా, లేక లోక్‌సభకు రాజీనామాలిచ్చి మంత్రులుగా కొనసాగడమా అన్నది ఇంతదాకా నిర్ణయంకాలేదు. మింగమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్లు తయారైంది వ్యవహారం. మంత్రిపదవులకు రాజీనామా చెయ్యమంటే వాళ్ళకు మనస్తాపం. లోక్‌సభ సభ్యత్వాలకు రాజీనామాచేస్తే మళ్ళీ ఎన్నికలు ముందు నుయ్యి వెనుగొయ్యి. ఏమైనా దీన్ని సకాలంలో సామరస్యంగా పరిష్కరించే ప్రయత్నంలోనే ఉన్నాడు ముఖ్యమంత్రి.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు అనుమతి, అంగీకారం పొందకుండానే చెన్నారెడ్డి కొందర్ని మంత్రులుగా తీసుకొన్నాడన్న ఆ విషయంలో అధిష్టానవర్గం విముఖంగా ఉందని తెలుస్తూంది. ఇదిట్లావుంటే, ఎన్నికలతర్వాత పార్టీ ఫిరాయించి, ఇందిరా కాంగ్రెసులో దూరినవారి విషయంలో

—తరువాయి 6 వ పేజీలో

## దారుణం, హృదయవిదారకం!

# గౌరవరం వద్ద లారీప్రమాదం- 11 మంది చావు!

ఘోరాతి ఘోరం, మహా దారుణం, హృదయాలను స్తంభింపజేసే విషాద సంఘటన! ఇటీవలికాలంలో ఒక్క ప్రమాదంలో ఒక్కసారి ఇంతమంది హతులు కావడమనేది జిల్లాలో జరగలేదేమోననిపిస్తుంది.

మద్రాసునుండి ఎరువుల మూటలతో ఒంగోలుకు పోతుండిన ఒక లారీ ఈరోజు (14 తేది) ఉదయం 7-30 గంటలకు గౌరవరం వద్ద గ్రాండ్ ట్రంకురోడ్డుమీద పిల్లవాగు బ్రిడ్జిగోడ వంతెనగోడ గుద్దుకొని ముప్పయ్ అడుగుల లోతుగల వాగులో పడిపోయి ఎరువు మూటల మీద కూర్చొనివున్న వారిలో 11 మంది అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు; అనేకమంది తీవ్రమైన గాయాలతో కావలి ఆస్పత్రిలో చేర్పబడి చికిత్స పొందుతున్నారు; అందులో ఇద్దరి

—తరువాయి 6 వ పేజీలో



నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలో నూతనాధ్యాయం!-

సామాన్య, మధ్యతరగతి ప్రజల చిరకాలవాంఛ ఈడేరింది-

జిల్లారాజకీయాలలో వినూత్న పరిణామం-

అభ్యుదయవాది, సేవాశీలి, కార్యదక్షుడు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి

స్వాగతం!

రాష్ట్రమండలిలో రెవిన్యూశాఖ మంత్రిగా నియమింపబడి

నెల్లూరుకు విచ్చేయు సందర్భాన హృదయపూర్వక

స్వాగతము!

కె. గోవిందయ్య,
రాజా టింబర్స్, నెల్లూరు.



జననం: 9-9-1930 మరణం: 5-4-78

# ఉత్తరక్రియలు

## శ్రీ కాకుటూరు భాస్కరరెడ్డి

మేనేజింగ్ పార్టనర్, హోటల్ అనురాగ్ - నెల్లూరు.

5-4-76 తేది రాత్రి స్వర్గస్తులైనారు. వారి ఉత్తరక్రియలు 17-4-78 తేది సోమవారం ఉదయం నెల్లూరులో వారి స్వగృహమందు జరుగును.

ఇట్లు

కాకుటూరు రాఘవరెడ్డి - తండ్రి

ముత్తుకూరు.

# భక్త్యంజలి

ప్రముఖ వ్యాపారస్తుడు, సహృదయుడు,
మా టింబర్ మర్చంట్స్ అసోసియేషన్
ఉపాధ్యక్షులు

## శ్రీ కాకుటూరు భాస్కరరెడ్డిగారు

5.4-78 తేది రాత్రి స్వర్గస్తులైనారు

ఆ నిరాడంబరునికి, నిర్మల హృదయునికి మా

కర్పూర నీరాజనం

సమర్పిస్తున్నాము.

ఇట్లు

నెల్లూరు టింబర్ మర్చంట్సు అసోసియేషన్

నెల్లూరు.

# బాష్పాంజలి

మాకు అత్యంత ఆప్తుడు, మా సంస్థ పురోభి
వృద్ధికి అహర్నిశలు పాటుబడిన
మాజీ ఉపాధ్యక్షులు

## శ్రీ కాకుటూరు భాస్కరరెడ్డిగారి

అకాల మరణానికి మా ప్రగాఢ సంతాపాన్ని
ప్రకటిస్తున్నాము.

ఇట్లు

ది నెల్లూరు టౌన్ సిమెంట్ స్టాకిస్టు
అసోసియేషన్

నెల్లూరు.

# పంచాయితీల్లోనూ రిజర్వేషన్లు?

పంచాయతీలు, సమితులు, జిల్లా పరిషత్తులలో హరిజనులు గిరిజనులకు రిజర్వేషన్లు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందట. త్వరలో చేయబోయే సవరణ బిల్లులో ఇది చేర్చబడుతాయని ఆంధ్ర అమాత్యులు లోగడ సెలవిచ్చారు. సవరణ బిల్లు శాసనసభ ఆమోదం పొందిన తర్వాత నవంబరులో ఎన్నికలు జరుపుతారట.

అంటే ఇప్పటి శాసనసభ, పార్లమెంటు స్థానాలవలెనే, హరిజనులు గిరిజనుల జనాభా ప్రాతిపదికగా పంచాయతీ స్థాయిలో కూడా రిజర్వుడు సీట్లు ఏర్పాటు చేస్తారన్నమాట. ఇది వరకు ఎప్పుడూ జరగని నూతన, ఎన్నికల ఆలోచన ఇది!

కాని ఇది అవసరమా? అభిలషణీయమా?

శాసనసభ, పార్లమెంటు సీట్ల రిజర్వేషన్ల విషయంలోనే చాలకాలంగా అనుకూల ప్రతికూల వాదాలు, ఆందోళనలు జరుగుతున్నాయి. మొట్టమొదట పది సంవత్సరాలపాటు రిజర్వేషన్లను రాజ్యాంగంలో ఏర్పాటు చేసినప్పుడు హర్షించినవారే కాని ఆశించినవారు లేరు. ఆ పదేళ్ళన్నది ముప్పయ్యేళ్ళు గావస్తున్నా, రిజర్వేషన్లు తీసివేయాలనే ప్రతిపాదన రావడంలేదు. పొడిగించుకుంటూపోతే నూరేళ్ళయినా రిజర్వేషన్లు వుంచేట్లున్నాయి; వుంచాలని కోరేట్లున్నారు. అంటే శాశ్వతంగా, శతాబ్దాలు దాటి శతాబ్దాలపాటు సమాజంలో హరిజనులు హరిజనులుగానే, గిరిజనులు గిరిజనులుగానే వుండిపోవాలన్నమాట! ఏ నాటికైనా సమాజంలో వారూ సమానులు, సాటివారు కావడానికి, ఆ స్థానాన్ని, ఆ ప్రతిపత్తిని వారు సంపాదించుకోడానికి, పొందడానికి ఇక ఎన్నటికీ అవకాశం లేదన్నమాట! వారు అస్పృశ్యులుగా, అంటరాని వారుగానే వుండిపోవాలన్నమాట!

మతాతీతము, కులాతీతము అని చెప్పుకునే మన సోషలిస్టు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఈ రిజర్వేషన్ల పద్ధతి ఏమాత్రం గౌరవప్రదమైనది కాదు. రాజకీయ పార్టీల ప్రాతిపదికన ఎవరైనా ఎన్నికలలో పాల్గొనాలి కాని, రిజర్వేషన్ల పద్ధతిలో కాదు. మొన్నటి ఎన్నికలలో ఇందిరాకాంగ్రెస్ సాధారణ స్థానాలలో హరిజనులను, గిరిజనులను అభ్యర్థులుగా పెట్టివుండలేదనుకోండి; వాళ్లు విజయం పొందివుండరా? సాధారణ స్థానాలలో సమర్థులైన అభ్యర్థులకు హరిజనులు గిరిజనులు ఓటుచేయకుండా; రిజర్వుడు స్థానాల్లో హరిజన గిరిజన అభ్యర్థులకు సవర్ణులు ఓటుచేయకుండా ఎవరైనా గిరి గీయగలుగుతారా? అందువల్ల రిజర్వుడు స్థానాలను రద్దుచేసి రాజకీయపార్టీలే ఆ వర్గాలకు అంత శాతం అభ్యర్థిత్వాలు కేటాయించాలనే నియమాన్ని పెట్టుకోవడం వాంఛనీయంగా వుంటుంది. లేకుంటే హరిజనులు గిరిజనులు అస్వతంత్రులు కావడమేగాదు, వారిమధ్య ఇతరుల మధ్య ఆ మాత్రం అట్లనే నిల్చిపోతుంది.

అటువంటి సందర్భంలో ఈ రిజర్వేషన్లను పంచాయతీ స్థాయికి దిగుమతి చేయడమనేది ఏ విధంగానూ సమర్థనీయం కాదు. ఇప్పటికే వారి మధ్య, ఇతరుల మధ్య సామరస్యం లేదు. మొన్నటి శాసనసభ ఎన్నికల తర్వాత ఆ వైషమ్యాలు మరింతగా పెరిగాయి. హరిజన గిరిజనేతర వర్గ ప్రజలలో ఇందిరాగాంధీ అన్నా, ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వమన్నా అసంతృప్తి, ఆగ్రహం కూడా ఏర్పడ్డాయి. హరిజనులను మరీ నెత్తిన పెట్టుకొంటున్నారనే ద్వేషం కూడా పాతుకొనిపోయివుంది. మొన్నటి ఎన్నికలు హరిజనులలో ఒక నిర్లక్ష్యపు ధోరణిని పురికొల్పాయనే భావం కూడా ప్రజలలో వుంది. ఈసారి పంచాయతీ ఎన్నికలలో వర్గ ఘర్షణలు తీవ్రంగా వుండబోతాయనే వదంతులు కూడా వ్యాపించాయి. అటువంటి సమయంలో రిజర్వేషన్లతో పల్లెల్లో ఎటువంటి వ్యతిరేకభావాన్ని కల్గింపగూడదో ఆలోచించాలి.

పంచాయతీలకు రిజర్వేషన్లే అక్కర లేదు: ఏ గ్రామంలో హరిజన గిరిజన జనాభా ఎక్కువవుందో, అక్కడవాళ్లే సర్పంచులుగా ఎన్నికవుతున్నారు. ఎటువంటి వత్తిళ్ళు, ఎవ్వరి దయాదాక్షిణ్యాలు అవసరం లేకుండానే ఎన్నికవుతున్నారు. సమితులు, జిల్లా పరిషత్తులకు హరిజనులు గిరిజనులు బలహీనవర్గాల వారికి అవకాశమివ్వాలని ప్రభుత్వం భావిస్తే, ముఖ్యమంత్రిగారును కాదనే వారుండరు. అధికార సమితులు, పరిషత్తులకు ఇందిరా కాంగ్రెస్ అధికార అభ్యర్థులను నిలబెడితే, వారు అనుమానం లేకుండా విజయం పొందగలరు. అందువల్ల రిజర్వేషన్ల ఆలోచనేదైనా వుంటే దాన్ని విరమించి, ఇతర విధంగా వారికి సముచితమైన గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించుటకు కృషిచేయడం, చర్యలు తీసుకోవడం బాగుంటుంది. ప్రభుత్వం అనుసరించే విధానం వివిధ వర్గాల ప్రజలమధ్య అఘాతాన్ని ఎక్కువచేసేదిగా వుండకూడదు. ★

# దేశానికి మూడుపార్టీలు అవసరం!

'దేశంలో సోషలిస్టు ఉద్యమం వెన్నెముక కోల్పోయింద'ని 'ఒక పాత సోషలిస్టు' వెలిబుచ్చిన భావాలు (మార్చి 31 'జనవాణి') ప్రతి మేధావి, రాజకీయాలపై కనీస ఆసక్తి వున్న ప్రతి పౌరుడు, కార్యకారణయుతంగా వ్యవహరించే ప్రతి రాజకీయపక్షం తీవ్రంగా ఆలోచించవలసినవి. మూడుదశాబ్దాల కాంగ్రెసు గుత్తాధిపత్యమూ, పన్నెండు నెలల జనతా రాజ్యమూ, పరిష్కరించిన సమస్యలకంటే సృష్టించిన సమస్యలే ఎక్కువగా ఉండడానికి కారణం సిద్ధాంతాలు, కార్యక్రమాలు ప్రాతిపదికలుగా కాక, కేవలం అధికారకాంక్ష, పదవీ వ్యామోహం మాత్రమే పునాదులుగా రాజకీయపార్టీలు ఏర్పాటుకావడమే! మనదేశంలో పార్టీల కలయికలు కానీ, చీలికలుగానీ సిద్ధాంత సంబంధ కారణాంతరాలతోకాక, అధికారాన్ని సులువుగా హస్తగతం చేసుకోవడం ఎలా, చేజిక్కిన అధికారాన్ని నిలబెట్టుకోవడం ఎలా, అనే వికృత గాఢాభిలాష కారణంగానే సంభవిస్తున్నాయని అనేక పాశ్చాత్య రాజనీతి శాస్త్రజ్ఞులు వ్యాఖ్యానించారు. అది దేశానికి ప్రతిష్ఠాకరం కాదు

## మేము - మీరు

ఇక్కడింకొక విషయం ప్రస్తావించాలి. రాజకీయాధికారాన్ని చేజిక్కించుకొనే విషయంలో నైతికం రాజకీయరంగంలోని అన్ని వర్గాలూ నెగ్గగల స్థితిలో లేవు. సంకుచిత స్వార్థ ప్రయోజనాన్నే సర్వదా

–తరువాయి 7 వ పేజీలో


HEARTY WELCOME

AND

WARM GREETINGS



To Honorable Minister for Revenue

**SRI N. JANARDANA REDDY**

on the occasion of his first visit to the District after his well deserved elevation to Andhra Pradesh Cabinet. That he should be endowed with the strength of many to fight to improve a lot of the poor is our constant and ardent prayer.

K. C. REDDY.

# వెంకటగిరి దౌర్భాగ్యస్థితికి దానిరాజరికమే కారణమా?

వెంకటగిరిని చూచినప్పుడల్లా ఏవేవో పరుసగాల భావాలు మనసుకొస్తాయి మనస్సులో. ఎందుకో విసుగేస్తుంది; జాలి కల్గుతుంది. ఎక్కణ్ణుంచో ఒక సన్నని విదారరేఖ వెన్నంటి వస్తున్నట్లనిపిస్తుంది. ఏదో ఎక్కడో ఎప్పుడో పోగొట్టుకొని, గాలిలో వీధుల వెంట వెతుక్కుంటూ తిరుగుతున్న బాటసారిని చూచినట్లనిపిస్తుంది - వెంకటగిరి 'నగరం' దృశ్యాన్ని చూస్తుంటే! జూదంలో రాజ్యాన్ని, దాంతో సర్వసంపదలూ కోల్పోయి, అవమానాలపాలై నిస్పృహతో అడుగులో అడుగు వేసుకొంటూ వెళ్ళిపోతున్న రాజుగారిలాంటి దాని వృద్ధాప్య దశలో మూలిగిపోయిన రాజసౌధం గుర్తొస్తుంది ఆ పురాతన పట్టణాన్ని చూచినప్పుడు! గత వైభవ ప్రాభవానికి శిథిల చిహ్నాలుగా మిగిలివున్న రాజభవనాలు, వాటి ప్రక్కనే ముక్కిన గుడిసెలు, అలంకారాలు లేని పట్టపు జీనుగు మాదిరి వున్న మహల్లు, వాటిని అనుకొని రేపోమాపో కూలిపోయేందుకు సిద్ధంగా వున్న పెంకుటిళ్ళు, అతుకుల గతుకుల రోడ్డుగా మారిన ఒకనాటి 'దక్షిణ రాజమార్గం'లు - గమనిస్తుంటే వెంకటగిరి టౌన్ పేరుగొప్ప ఊరుదిబ్బ అనేసామెతను జ్ఞాపకం చేస్తుంది.

వెంకటగిరి సంభయ్యేట్సుగా మేజరు పంచాయితీ. టౌన్‌జనాభా ఇంచుమించు 20 వేలుంటుంది. టౌన్లోని రాగసైన బంగారుపేటను వేరేపంచాయితీగా చేశారు. దాన్నికూడా టౌన్లో కలిపితే, అది మునిసిపాలిటీ స్థాయికి తగినంత టౌనే. అయినా దాన్ని మునిసిపాలిటీ చేయిందాలనే ప్రయత్నంకానీ, కదలిక ఆ దిశగానీ లేదు. ఎందువల్లనో వెంకటగిరి ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. మధ్యాహ్నం పూట

## జిల్లావార్తలు

జనసందడితో నిన్న సోమరిలా ఉంటుంది. పంచాయితీ పాలన అందరికీ అస్తవ్యస్తంగా వున్నా అడిగే నాధుడు లేడు. మా విలేకరి వ్రాస్తున్నారు: పారిశుధ్యం అన్నది లేనే లేదు; వీధులు శుభ్రం చేయబడవు. దోమలు, ఈగల బారి నుండి తప్పించుకొనే అవకాశం లేదు. రోడ్ల ప్రక్కన, మురుగు కాలువలు, గొందుల్లో పెంటకుప్పలు - భరించరాని వాసన. మురికి నీరు గుంటల్లో చేరి మురుగు నీరై, చిన్న చిన్న సరస్సులవలె తయారయ్యాయి; వాటిలో పందులు ఈదులాడుతూ సదరు దుర్గంధాన్ని వీధుల నిండుగా నింపడమేగాక, దారినపోయే వారిమీద 'హోళీ' జల్లు కూడా జరిపిస్తాయి. ఎక్కడంటే అక్కడ అంగళ్ళు. మరీ ఆ బస్టాండువద్ద టీబంకాలతో బాటు. ఆ బజారు ఏమిటో ఎగుడు దిగుడుగా గందరగోళంగా ఉంటుంది.

అన్నీ అటుంచి, ఇంటిపన్నుల విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని ఒక ఆరోపణ. అది ఆషామాషీ ఆరోపణ కాదు. మాజీ సర్పంచ్, బాధ్యత గల్గిన పౌరుడు శ్రీ బండారు సుబ్బరాయులు చేస్తున్న ఆరోపణ. రాజాగారి భూముల భవనాలమీద వేయదగినంత పన్ను వేయడం లేదని, వసూళ్ళలో కూడా పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆయన అంటున్నారు.

ఆయన కొన్ని లెక్కలు చూపిస్తున్నారు: మాతంబడి- రాజాగారి మహళ్ళ నాటకశాల, మనోహరశాల, వినోదశాల, పంటశాల వగైరా యిళ్ళకు 1967-68లో రు 11,791-40 లు పన్ను వేశారట; దాన్ని అప్పీలులో రు 8280-58 లకు తగ్గించారట. 1972-73లో తిరిగి అసెస్మెంటు చేసి రు 12,311-14 లు విధించారట; అప్పీలులో రు 9,910-18 లు చేశారట. 1977-78లో రు 14,664-92 లు పన్ను వేశారట. అంటే ఈ పదేళ్ళలో రాజాగారి ఇళ్ళమీద పన్నులు 3వేల రూపాయలకంటే ఎక్కువ పెరగలేదన్నమాట. అదే సామాన్య పౌరుల ఇళ్ళమీద పన్ను ఈ పదేళ్ళలో పదింతలు పెరిగింది. అంతేకాదు; డిమాండు

—కొరవ 10 వ పేజీలో

# అదనపు ఇంటిపన్ను వసూళ్లు మానాలి!

నెల్లూరు జిల్లా గృహ యజమానుల, విద్యుత్ వినియోగదార్ల సమాఖ్య ఒకటి ఉందన్న సంగతి చాలా మందికి తెలియదు. 6 వ తేదీ కో.ఆ. బ్యాంకు ఆవరణంలో శ్రీ సి.సి. సుబ్బరాయుడు అధ్యక్షతన ఆ సంఘం ఒకసభ పెట్టింది. రాష్ట్ర రేట్‌పేయర్ల సంఘం కన్వీనరు శ్రీ వి.ఎం.ఎస్. దశరథిరావు, శ్రీ ఆర్.ఎల్. రెడ్డి, శ్రీ వి.సి. కొండయ్య తదితరులు మునిసిపల్ పన్నులు, పౌరుల ఇబ్బందులను గూర్చి ప్రసంగించారు.

అందులో కొన్ని ముఖ్యమైన విషయాలను ప్రస్తావిస్తాము - మునిసిపాలిటీ అదనంగా విధించిన ఇంటిపన్ను వసూళ్లు వెంటనే నిలుపుదల చెయ్యాలని కోరారు. ఆ పన్ను చాలా విపరీతంగా విచక్షణా రహితంగా వేశారని, వాటిమీద హైకోర్టులో దావాలు దాఖలు అయ్యాయనీ; అదనపు పన్నులమీద నిర్ణయం, రేపు ఎన్నికల తర్వాత రాబోయే మునిసిపల్ కౌన్సిల్‌కు వదలెయ్యాలని అన్నారు. వార్డుల్ని స్పెషలాఫీసర్లు సవరించడానికి ఓటర్ల లిస్టు సరిగాలేదని; ఓటర్లుగా చేర్చుకొనబడనివార్ని త్వరలో చేర్చుకోవాలని కోరారు. సంవత్సరానికి రు 100 లు బాడుగవచ్చే యిళ్ళమీద పన్ను రద్దు చేసింది ప్రభుత్వం. అయినా అది అమలు జరగడంలేదని ఈ సభలో విమర్శించారు; మరుగుదొడ్లు ఎక్కువగా కట్టించాలన్నారు. వెలగని వీధిలైట్లను వెలిగించమని కోరారు.

కొళాయిల్లో రోజుకు 12 గంటలు నీళ్ళు వస్తాయని చెప్పినప్పటికీ ఒక పేటకు రెండు గంటలు కూడా రావడం లేదంటూ ఒక అభ్యర్థన. పార్కులు పెంచమని; రక్షిత మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయమని; పన్నుల విధింపులో ఒక అసెసర్ల కమిటీ ఏర్పాటుచేసి, వారి సంప్రదింపులు-ఇట్లా అనేకానేక కోరికలు కోరారు.

**సభలు సమావేశాలు**

కోరికలు తీర్చే కోరికలేదా కాగితాల మీద తీర్మానాలు వ్రాసుకొని ప్రయోజనం లేదు. టౌన్లో పౌరులు ఎదుర్కొంటున్న సమస్యలు, దైనందిన బాధలను పరిశీలించుకోవాలి, తెలుసుకోవాలి; వాటిని పరిష్కరించడాన్ని ఆలోచించాలి. వీలైతే సామరస్యంగా, లేకపోతే పోరాడియైనా పరిష్కరించుకోవాలి. అందుకొక పటిష్టమైన పౌరసంఘం ఉండాలి; దానికి వార్డువార్డుకో శాఖలుండాలి. అంతేకాని, కేవలం లెటర్‌హెడ్ సంఘాలతో, తీర్మానాలతో లాభం లేదు.

### ఉగాది మహిళాసమ్మానం

సువర్ణా రామరెడ్డి కళాభారతి వసంతోత్సవం పేరట ప్రతి ఉగాది నాడూ

—కొరవ 11 వ పేజీలో



సేవానిరతి, దీక్షాదక్షతలు కలిగిన

శ్రీ ఎన్. జనార్దనరెడ్డిగారు

ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలిలో రెవిన్యూమంత్రిగా నియమింపబడిన సందర్భంగా

దక్షిణ తాలూకాల రైతాంగపక్షాన నెల్లూరుజిల్లాకు

విచ్చేస్తున్న సందర్భంగా

హృదయపూర్వక స్వాగతం

సోమశిల ప్రాజెక్టు ప్రయోజనాన్ని

దక్షిణ తాలూకాలందచేయగలరనే విశ్వాసము మాకుంది

ఈపూరు కుమారస్వామిరెడ్డి

దక్షిణతాలూకాల రైతుసంఘం — కన్వీనరు

# 11 మంది దుర్మరణం

[మొదటిపేజీకొరవ]

...స్థితి ఆందోళనకరంగా వున్నదంటున్నారు.

చనిపోయినవారు, గాయపడినవారు అద్దంకితాలూకా ఎనికర్లపూడి, చీమకుర్తి సమీపం విలారుగ్రామస్థులు; వీరు ఆ లారీలో గొర్రెలను మద్రాసుకు తీసుకపోయి అమ్ముకొని, ఎడ్లవులు కొనుక్కొని అదేలారీలో తిరుగుప్రయాణమై వస్తున్నారు; వీరిలో కొందరు గొర్రెల యజమానులు, కొందరు కూలీలు; లారీ ఆ బ్రిడ్జి దగ్గరకు వచ్చేసరికి డ్రైవరు కంట్రోలు తప్పడంవల్ల జరిగిన ఘోరసంఘటన, వాగులో పడిపోయిందని తెలుస్తున్నది. చనిపోయిన పదకొండుమంది మొగలవంటి మనుషులు. గాయపడి చికిత్సపొందుతున్న వారిలో నలుగురైదురు ఉన్నారు.

మంత్రి జనార్దనరెడ్డి పర్యటన కార్యక్రమం పాల్గొనడానికి నెల్లూరునుండి రావలసిపోతుండిన పత్రికావిలేఖరుల బృందం కూడా ప్రొద్దున్నే ఈ దారుణదృశ్యం చూసింది. ప్రమాదం సంగతి జనార్దనరెడ్డికి చెప్పగా, ఆయన స్పీకరు శ్రీ దివి కొండయ్య చౌదరితోకలసి ఆస్పత్రిలో చావుబతుకులతో వున్నవారిని చూడడానికి; ప్రమాదస్థలాన్నికూడా చూడబోతున్నారని తెలుస్తున్నది. ★

## హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ కొరవ)

శాసనసభ పార్టీలో వ్యతిరేకత కానవస్తోంది. ఆటువంటివారికి మంత్రిపదవులివ్వడాన్ని చాలామంది వ్యతిరేకిస్తున్నారు. ఈవ్యవహారం చాలాదూరం పోయేట్టుంది. ఇటువంటి అవకాశవాదులకు మంత్రిత్వాలు యివ్వడమంటూ జరిగితే తాము తిరుగుబాటు చెయ్యాల్సివస్తుందని కొంతమంది శాసనసభ్యులు నరాసరి ముఖ్యమంత్రికే తెలియచేశారట. ఇందిరా కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నికల్లో గెలిచినవారిలో సమర్థులు, దక్షులు లేరా, ఈ అవకాశవాదులకు మంత్రిపదవులివ్వటమేంటి? - అని కొందరు బాహాటంగా విమర్శిస్తున్నారు.

గతవారం రాజధాని నగరంలో చెలరేగిన అశాంతి అలజడి పూర్తిగా సమసిపోయింది. ప్రతిపక్షాలతో ముఖ్యమంత్రి సామరస్యంగా, దాశరథ్యంగా వ్యవహరించడంవల్ల ఈ సమస్య ఇంత త్వరగా పరిష్కారమైంది. ఈ సంఘటన మీద న్యాయవిచారణ జరుగుతుంది. ఆ విచారణ పూర్తయి, శిక్షార్హులను, దోషులను శిక్షించడం - ఇవన్నీ సక్రమంగా జరిగిపోతాయి. ఇప్పుడు ప్రభుత్వాన్ని వేధిస్తున్న సమస్య అదికాదు. మొన్నటి అలజడులలో స్పష్టంగా నిర్దిష్టంగా బయటపడింది-నగరంలో మజ్లిస్ ఇత్తెహాద్ వారి ప్రాబల్యం, పట్టు. ప్రతి ముఖ్యమంత్రి తమ సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం, దూరాలోచన లేకుండా ఈ మజ్లిస్‌ను విపరీతంగా పోషించారు. అందువల్లనే వాళ్ళు నగరంలో బాగా పాతుకుపోగల్గారు; ఒక బలమైనవర్గంగా తయారు కాగల్గారు. ఇన్నాళ్లూ ముఖ్యమంత్రుల ప్రాపు సంపాదించుకోగల్గటంవల్లనే ఆ సంస్థ ఆస్తిపాస్తుల విషయంలోకూడా లాభపడింది. ఒకనాటి రజాకర్ నాయకుడు ఖాసింరజ్వీ పాకిస్తాను వెళ్ళిపోతూ, తన వారసుడుగా సలుద్దీన్ ఒవాసీ తండ్రిని నియమించడం, ఆతని తర్వాత ఒవాసికి వారసత్వం లభించడం- ఇవన్నీ చూస్తు చేజరేదో గూడుపుఠాణీ ఉందనే అభిప్రాయం కలగకమానదు. ఏమైనా ఈ మతవాదులతో ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అగత్యం వుందని మొన్నటి అలజడి నిరూపించింది. నగరంలో వారి ప్రాబల్యం తగ్గించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవల్సిన అవసరం వుందని తెలియజేసింది. ★

సోంపేట డి॥ మున్సఫు కోర్టులో

**O. S. 242/1974 E. P. 83/76**

గెడ్డాం చిన్నయ్య —డి. హో.

ఉప్పాడ వాండ్రాసి వగైరా —జె. డి.లు

యీ నెంబరు గీకిపైగం వగైరా సొమ్ము వసూలు నిమిత్తం యీ నెంబరు (జె. డి.లు) గారి యీ దిగువ వివరించిన స్థిరాస్తి సైటు కోర్టులో తే 6-6-1978 ది ఉదయం 11 గంటల లగాయతు సాయంకాలం 5 గంటల వరకు వేలం వేయబడును. పాటదారులు వచ్చి పాడుకోవచ్చును.

షెడ్యూలు

శ్రీకాకుళం జిల్లా సోంపేట సబ్ రిజిస్ట్రారు జిల్లా సోంపేట తాలూకా అంపురం గ్రామం యేకవీధి ఉత్తరశ్రేణిలో తూ॥ ప॥ సుమారు 7 మూరలు. ఉ॥ ద॥ సుమారు 150 మూరలు. గలపూరి యిల్లు ఖాళీ రు 1-50 లు కిమ్మత్తు రు 500-00 లు. తూ॥ ఉప్పాడ బైరాగి పెంకుటిల్లు. ద॥ రాజమార్గం. ప॥ గెడ్డాం అప్పన్న పెంకుటిల్లు ఉ॥ గజేంద్రమహంతి పల్లం.

అమినువాల్యు రు 1000-00

ఎస్. సి. పట్నాయక్
అడ్వకేటు


## శ్రద్ధాంజలి



ఆప్తుడు, శ్రేయోభిలాషి. మాలో ఒకరైన

**శ్రీ కాకుటూరు భాస్కరరెడ్డిగారు**

5-4-78 తేది అకాల మరణానికి

మా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నాము.


ఇట్లు

| | |
|---|---|
| వి సి. విహార్ | నెల్లూరు |
| సునీతా ఇండస్ట్రీస్ | ,, |
| హోటల్ అనురాగ్ | ,, |
| శ్రీ ఉమా టింబర్ డిపోవారు | ,, |
| రంగమహల్ | ,, |
| శేష్‌మహల్ | ,, |
| వినాయక సినిమా | ,, |

చైతన్యానికి మారుపేరు - వుత్సాహానికి మరోపేరు

స్నేహపాత్రుడు - అభ్యుదయభావుకుడు

# శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి



రాష్ట్ర రెవిన్యూమంత్రిగా నియమింపబడినతర్వాత

తొలిసారిగా నెల్లూరు వస్తున్న ఈ సంతోషసమయంలో వారికి

## నెల్లూరు "కపర్ది స్ట్రా బోర్డ్సు"

శుభాకాంక్షలు తెల్పియజేస్తూ, నెల్లూరుజిల్లా సత్వర పారిశ్రామికాభివృద్ధికి

ఆయన నిరంతరం కృషిచెయ్యాలని ఆకాంక్షిస్తూంది.

# నెల్లూరు లబ్బీల్లో
## విహార్మకుడు

### మంత్రి జనార్దనరెడ్డి

రెవిన్యూమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి ఈరోజు (14 తేది) కావలినుండి జిల్లాపర్యటన ప్రారంభించారు. రేపటి నుండి వారి కార్యక్రమం–

15 తేది మధ్యాహ్నంవరకు అల్లూరు నియోజకవర్గం; మధ్యాహ్నం నుండి సా. 4-30 వరకు కోవూరు నియోజకవర్గం; సా. 4-30 నెల్లూరులో అధికార అనధికార పరిచయానంతరం అల్పాహార విందు, వ్యాంకి ఆవరణంలో బహిరంగసభ. రాత్రి మకాం.

16 తేది ఉదయం పొ ట్టి పా ళెం, సాయంత్రం వి. ఆర్. కళాశాలలో డాక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగే సన్మానం ఉపాహార విందు; అక్కడ నుండి గూడూరు; రాత్రి మకాం.

17తేది ఉ 11-30 చెన్నూరు, 1-30 గూడూరు; 3 గంటల నుండి వాకాడు ప్రయాణం, రాత్రి మకాం.

18 తేది వాయు: పేట, సూళ్ళూరుపేట; రాత్రి వాకాడు మకాం

19 తేది ఉదయం తిరుపతి ప్రయాణం, యూనివర్సిటీ కార్యక్రమాలు; రాత్రి వాకాడు.

20 తేది వెంకటగిరి-లో మంత్రితో కలిసి గూడూరులో, పదిమంది సర్పంచుల సమావేశం; 10-30 తిప్పవరప్పాడు; మ. 1 గంటకు నెల్లూరు; 2-30 కి కందుకూరు ప్రయాణం. కందుకూరులో ముఖ్యమంత్రి కార్యక్రమాలలో పాల్గొంటారు. రాత్రి ఒంగోలు మకాం.

21 తే: ఉదయం హైదరాబాదు ప్రయాణం.

ఈ కార్యక్రమంలో లేవుగాని, జనార్దనరెడ్డి పర్యటనలో ప్రతిబింబించే ఒక కార్యక్రమం వున్నట్టుంది; విందులు వినోదాలు కాక. ఈ కార్యక్రమాల్లో విశేషాలు– నెల్లూరులో పెన్న ఉత్తరపు ఒడ్డున విశాలమైన ఘనస్వాగతం; పొట్టిపాళెం అరుంధతి పాళెంలో సభ, ఉపాహారవిందు; జనార్దనరెడ్డికి స్వాగతం చెప్పడానికి వన్నెలు చిన్నెలు దిద్దుకొంటున్న గూడూరు, స్వగ్రామమైన వాకాడులో ఏకోన్ముఖంగా జరగబోతున్న స్వాగత సత్కారాలు; మాకు తెలియకుండా ఇంకెన్నో, మరెన్నో!

మొత్తానికి జనార్దనరెడ్డి పుట్టి పెరిగిన వాకాడులో మూడురాత్రులు నిద్ర చేస్తున్నారు!

జనార్దనరెడ్డి వ్యక్తుల విందులను అంగీకరించకుంటే ఎంత బాగు వేదోగదా అనిపిస్తుంది ఈ విమర్శకుడికి.

### కృష్ణాపట్నానికి మంచిరోజులు?

చూస్తుంటే కృష్ణాపట్నానికి మంచి రోజులువచ్చే ప్రమాదం మే చీదో దగ్గర్లోనే వున్నట్లుంది. మొన్న 10 తే. ముగ్గురు విదేశీ నిపుణులు కృష్ణాపట్నం రేవును చూడివెళ్ళారు. బ్రిటీషు వారి ఒక ఆర్థిక సహాయక ప్రణాళికక్రింద మన రాష్ట్రంలోని కొన్ని రేవులను అభివృద్ధిపరచే ఆలోచన వుందట. వాటిలో మన కృష్ణాపట్నం కూడా ఒకటి. చిన్న రేవులరేవుగా అభివృద్ధి చెయ్యడానికి ఏమాత్రం అవకాశం వుందో ఆ నిపుణులు సంఘం పరిశీలించిందట. మత్స్యశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ బి. పోతరాజు వారితో సంప్రదించారు. ఈ సంఘం మరొక పదిహేను రోజుల్లో తమ నివేదిక సమర్పిస్తుందట.

ఆ విదేశీయులు మైపాడు, ఇస్కపల్లి కూడా చూచివెళ్ళారు. కృష్ణాపట్నాన్ని చేపల రేవుగా అభివృద్ధిచేస్తే, చేపల వ్యాపారం బాగా సాగుతుందని చాలా మంది నిపుణులు చెప్పివున్నారు. కాబట్టి ఈ నిపుణుల సంఘం కూడా కృష్ణాపట్నానికి సుముఖంగానే ఉండవచ్చు. అందువల్లనే కృష్ణాపట్నానికి మంచిరోజులు రాబోతున్నాయని ఆ పిస్తుంది. కృష్ణాపట్నానికి మంచిరోజులంటే జిల్లాకే మంచిరోజులన్నమాట!

### పి. ఏ.

శ్రీ డి. సుబ్బారాయుడు 9 తేదినవే చార్జి ఇచ్చివేయారు; వారి స్థానంలో పి.ఏ.గా ఇంకా ఎవ్వరూ నియమింపబడలేదు. ప్రస్తుతానికి డి.ఎస్.ఓ. శ్రీ పి. వి. రమణమూర్తి ఇన్‌చార్జి.

### సింహపురి సింహాలు

ఇంతవరకు నెల్లూరు లయన్స్ క్లబ్‌ను సింహపురి సింహాలు అనేవాళ్ళం. ఇప్పుడు అలా అనడానికిలేదు; సింహపురిపేరుతోనే వేరొక లయన్స్‌క్లబ్ ఏర్పాటైంది. ఆ క్లబ్బు 'చార్టర్' ప్రదానోత్సవం 9 తేది కన్నుల పండుగగా జరిగింది.

లయన్స్ జిల్లా గవర్నరు శ్రీ కాశయ్య చౌదరి చార్టర్ ఇవ్వగా, క్లబ్బు అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఎన్. రంగనాథం శ్రీ ఎ. వి. భూషణం అందుకున్నారు. జిల్లా సెషన్సు జడ్జి శ్రీ పి. వి. రంగారెడ్డి చార్టర్ సావనీర్ ఆవిష్కరించారు. పరిచయ ప్రసంగాలు, శుభాకాంక్షల వుపన్యాసాలు, మొమెంటోల బహూకరణాలు ఇత్యాది కార్యక్రమం దీర్ఘంగానే జరిగింది.

### బ్యాంకులకు అధికార్లు

కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు డి. ఆర్. ఓ. శ్రీ వి. ఎస్. సంపత్ చేర్మెన్‌గా, జిల్లా సహకారాధికారి, బ్యాంకు సెక్రటరీ సభ్యులుగా ప్రభుత్వం పాలకవర్గంగా నియమించింది.

అనంతరి రాజకీయ ప్రాబల్యానికి ఆయువుపట్టు ఈ బ్యాంకి. కాలం కలిసి రానప్పుడు అన్నీ ప్రతికూలంగానే పరిణమిస్తాయి!

మార్కెటింగ్ సొసైటీకి మాత్రం కాకాని రమణారెడ్డి జా బైపరరు వుంటారట. దివాలాతీసిన సంస్థపదవి వుంటేనేం, పోతేనేం!

ఎల్. ఎం. బి. లకు కో ఆపరేటివ్ డిప్యూటి రిజిస్ట్రార్లు స్పెషల్ ఆఫీసర్లుగా నియమింపబడినారట

### ఆటోమేటిక్ ఎక్స్ఛేంజి

'అదిగో ఇదిగో' అంటూ ఏళ్ళు పూళ్ళు గడచిపోతున్న నెల్లూరు ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి 1979-80లో, అదీ ఇంకా రెండేళ్ళలో, ప్రారంభించబడుతుందని టెలికమ్యూనికేషన్సు డి. ఇ. శ్రీ జగన్నాథరావు చెప్పారు. భవనం ఇంకా జరుగుతున్నది. మెషినరీ ఇతర సామాగ్రికోసం ప్రారంభం కాబోతున్నదంటారు ఆయన.

ఈ ఆటోమేటిక్ ఎక్స్ఛేంజి క్రింద 2100 టెలిఫోన్లు వుంటాయి. నెల్లూరులో టెలిఫోను వ్యవస్థ ఒక్కటీ సక్రమంగా లేదు. ఎక్స్ఛేంజి ప్రారంభమయ్యే నాటికి ఇన్ని అవస్థలు రావా!

ఈ సంవత్సరం ఒంగోలు, గూడూరు, సర్కిళ్ళలోని గ్రామప్రాంతాలలో ఐదు కొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజిలు ప్రారంభించబడతాయట.

### కోవూరు ట్రంకాల్

నెల్లూరు - కోవూరుమధ్య ఇంతవరకు లోకల్ కాల్సుగావుండేవి. ఏప్రిల్ 1 తేదినుండి ట్రంక్ కాల్ రేటు; యూనిట్ పైసలు చార్జి

టెలిఫోన్ చార్జీలు పెంచివేస్తున్నాయి. సౌకర్యాలకేమో సున్నా; కాని భారం మోయగలిగేనా వుండవద్దా? చార్జీలు అందుబాటులో లేకుండా పెంచితే కొత్తకనెక్షను అడగడం మానేస్తారనే పోస్టల్‌శాఖ ఉద్దేశమా?

ఈనాడు నెల్లూరు కోవూరు జంట నగరాలుగా కలిసిపోయాయి. వారి కాల్స్ ట్రంక్‌కాల్సు చేయడం ఏమిన్యాయం?

### కోవూరు సొసైటీ

కోవూరు బిల్డింగ్ సొసైటీ ఎన్నికల్లో శ్రీ తిలుమూడి యానాదిరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ కాట రెడ్డి యానాదిరెడ్డి కార్యదర్శిగా, శ్రీ కె. వెంకటసుబ్బయ్య, శ్రీ శీలం శెట్టి రంగయ్య, శ్రీ పెనుబోతి రామయ్య డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

—కొరవ 6వ పేజీలో



*on the occasion of the*
*First Visit of*

## SRI N. JANARDANA REDDY

Hon. Minister for Revenue

**TO THE DISTRICT**

I extend most affectionate
and cordial welcome

*May gods shower their*
*Blessings and give him*
*strength to serve the poor*

**D. SESHA REDDY**

## వేమము-వీఁధు

(3 వ పేజీతరువ)

కాంగ్రెసుకే అభివృద్ధి నిరోధక, సంఘ వ్యతిరేక, అవకాశవాదులు ప్రగతిశీల వామపక్ష ప్రజాతంత్ర సామ్యవాద శక్తులను తన చేతుల్లో కీలుబొమ్మలుగా చేసుకొని, మొత్తం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్నే హాస్యాస్పదం చేస్తున్న వైనం ఎంతో జుగుప్సాకరంగా ఉంది. మరికొంత స్పష్టంగా, నిర్మొహమాటంగా చెప్పాలంటే, ఆనాటి కాంగ్రెసులో, ఈనాటి జనతాలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల ఆధిపత్యం బలపడేందుకే వామపక్ష వర్గాలు ఉపకరించాయి, ఉపకరిస్తున్నాయి గానీ, ఆ పార్టీల పోటీ వ్యూహంలో ఎటువంటి ప్రధానమైన మార్పునూ తీసుకురాలేకపోతున్నాయి.

ఇకే ఇంతకన్నా హాస్యమైన మరొక విషయం- సిద్ధాంతపరంగా, సుసంఘటిత సంస్థలుగా వెలుగొందుతున్న కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెసు, జనతాల అనంగత బాంధవ్యంతో సామ్యవాద సమాజమనే లక్ష్యాన్ని శాశ్వతంగా ఏమాత్రం అవకాశంలేకుండా చేయడం. ఇట్లాంటి అధ్వాన్న పరిస్థితిలో భారత రాజకీయ రంగం వున్నప్పుడు, దేశంలో అసంతృప్తి ప్రబలిన కారణంగా చెలరేగే 'అతివాద అరాచక శక్తుల్ని అణిచివేయడానికి' అనే నెపంతో ఫాసిస్టు నియంతృత్వం తలెత్తే ప్రమాదం ఉంది.

డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి ఇటీవల 'సన్ డే' అనే ఆంగ్ల వారపత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో "జనతాపార్టీ నిస్సందేహంగా మితవాద రాజకీయపక్షమే. దాన్ని మరొక విధంగా చిత్రించే ప్రయత్నం వెగ్గదు" -అని కుండ బద్దలుకొట్టినట్లు చెప్పారు. ఇది ఆ పార్టీ గొంతు సొమ్మంతను లకు కనువిప్పుగావాలి. ఆదేవిధంగా కాంగ్రెసుతో సి. పి. ఐ., జనతాతో సి. పి. ఎం. ఇప్పుడు సాన్నిహిత్యాన్ని ఆ పార్టీలు పునరాలోచించాలి. కమ్యూనిస్టు పార్టీలు ఐక్యత గావర్ధిల్లక తప్పదు అసన్నమైందని వారు గుర్తించాలి. వారితో సోషలిస్టు శక్తులుకూడా సమైక్యంకావాలి. ప్రజాస్వామ్యం హితబద్ధమూ, అర్థవంతమూ, ఫలవంతమూ కావాలంటే- మితవాదశక్తుల కూటమి గా జనతా, వామపక్ష ప్రజాతంత్ర శక్తులని విభజించటంద్వారా 'సమత', మధ్యేమార్గాన్ని అవలంబించే తాత్కాలిక సంస్థగా కాంగ్రెసు రూపొందాలి.

తిరుపతి —ఎస్. హెచ్. సీతారామశర్మ

★ ★ ★

### బుక్ లింక్స్

బుక్‌లింక్స్ అనబడే బాపుగ పుస్తకాల వ్యాపారాలను గూర్చి 'మాటకచేరి' (ఏప్రిల్ 4)లో చేసిన విమర్శ సహేతుకంగానేవుంది. కాని 'ఇంటింట వాణీపాదం' అనే సంస్థను అగాట కట్టిపెట్టడానికిలేదు. అది వ్యాపారదృష్టితో నిర్వహింపబడుతున్న సంస్థకాదు. సత్సాహిత్యప్రియులు ఈసడించుకునే తవసాహిత్యాన్ని, బూతు సాహిత్యాన్ని 'వాణీపాదం' తన ధాయలకైనా రానివ్వటంలేదు. తన నియమాలను, సంకల్పాన్ని చిత్తశుద్ధితో పాటిస్తున్నది గనుకనే వాణీపాదం, తన నియమాలకు బద్ధులై అరువందలమందిసభ్యుల్ని మించనట్లు చేర్చుకొనలేకపోయింది. అందరు సభ్యులుంటే ఆ సంస్థకు చందాలగొడవే ఉండకపోను! ప్రస్తుతం వాణీపాదం సభ్యుల సంఖ్య 150. వారివ్వాల్సిన వసూలయ్యే చందాల మొత్తం దాదాపు రు 1000 లు. ఎందుకో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలకు, పత్రికల కొనుగోలుకు, కొత్తపుస్తకాలు సరిపోతున్నాయి. ఇక నిర్వాహణ వ్యయాలేమైనా వుంటే, నిర్వాహకులు చేతులు కాల్చుకొనక తప్పదు. ఇది వ్యాపారసంస్థ కాదుకాబట్టి లాభాల ప్రసక్తి లేదు, లాభాల ప్రసక్తి లేదు కాబట్టి నసిడు సాహిత్యాన్ని పోషించే అవకాశంలేదు.

జిల్లాగ్రంథాలయ సంస్థ తమ సంచార గ్రంథాలయం ద్వారా ప్రతినిత్యం క్రమబద్ధంగా పుస్తకాలు పంపిణీ చేయగల్గితే ఈ వాణీపాదం అవసరమే లేకపోను. మంచి సాహిత్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడమే వాణీపాదం ధ్యేయం. ఇదొక రకమైన స్వచ్ఛంద సంస్థ కేవలం సాహిత్యతృష్ణతోనిర్వహింపబడుతున్నసంస్థ.

నెల్లూరు —'ఇంటింట వాణీపాదం' నిర్వాహకులు ★

శ్రీ సర్వోదయ
కాన్వెంట్ & హాస్టలు
నెల్లూరు.

పై సంస్థ త్వరలో నెల్లూరు టౌన్‌లో ప్రారంభింపబడును. 1 వ తరగతి నుండి 7 వ తరగతివరకు చదువుకొను విద్యార్థినీ విద్యార్థులను చేర్చుకొనబడును. శుభ్రమైన స్పెషల్ భోజనం, అనుభవమైన టీచర్ల విద్యాబోధన, వుండుటకు వసతి వగైరా నవీన పద్ధతులలో నడుపబడును. తే 1-5-78 ది నుండి అడ్మిషన్లు తీసుకొనబడును. వివరములకు —

రొటేరియన్
పొమ్మిన సుబ్రహ్మణ్యం
సంతపేట - నెల్లూరు.

శ్రీ రామకృష్ణ
యాత్రా స్పెషల్ సర్వీస్
7.21. గోపురం వీధి రంగనాయకులపేట,
నెల్లూరు - 524001.
ఫోన్ నెం. 912

కాశీ, బదరీనాథ్, కేదార్‌నాథ్, పశుపతినాథ్ (నేపాల్) కాశ్మీర్, సిమ్లా, జగన్నాథపురి, అయోధ్య, గయ, జయపూర్, ప్రయాగ, అజ్మీర్, ద్వారక, పండరీపురంతోసహా సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలకు తే 27-4-78న మా స్పెషల్ 2-వ తరగతి రైల్వే క్యారేజీలు బయలుదేరును.

35 రోజులు రెండుపూటల భోజనములతోసహా
టిక్కెట్టు 1-కి 900/- లు

తే 10-6-78 న మొదటి తరగతి (I Class), రెండవ తరగతి రైల్వే క్యారేజీలు బయలుదేరును. 65 రోజులు 2 పూటలు భోజనంతో I Class చార్జీ రు 2300/-లు II Class చార్జీ రు 1200/-లు

తే 10-5-78న సంపూర్ణ దక్షిణదేశ యాత్రలు
20 రోజులు

2 పూటలు భోజనముతో స్పెషల్ బస్సు చార్జీ రు 350/-లు
ఆర్డినరి బస్సు చార్జీ రు 260/-లు

15 రోజులు సిలోన్ యాత్రలు
15 రోజులు గోవా. గోకర్ణం, బొంబే యాత్రలు

పూర్తి వివరములకు పై అడ్రసుకు వ్రాయండి.



సామాన్యుల కష్టసుఖాలు, సమస్యలు ఎరిగిన నాయకుడు
హరిజనోద్ధరణకు అంకితమైన సేవాసంస్థకు సారథి

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి

రాష్ట్ర రెవిన్యూమంత్రి కావడం బలహీనవర్గాలకొక శుభసూచకం.

పేదసాదల స్థితిగతులు, జీవనవిధానం మెరుగుపరచడానికి,
నిరుద్యోగ నిర్మూలనకు ఆయన కృషిచేయగలరని;
రెవిన్యూశాఖను సామాన్యులకు సన్నిహితమైన ప్రజాశాఖగా
తీర్చిదిద్దగలరని ఆశిస్తున్నాము.

—నెల్లూరుజిల్లా గౌడసంక్షేమ సంఘం.



నెల్లూరు జిల్లా రాజకీయాకాశంలో ధృవతార

కొత్తతరం ఆశలకు ఆశయాలకు ప్రతినిధి

చైతన్యస్ఫూర్తి గల్గిన యువనాయకుడు

బలహీనవర్గాల ఆశాజ్యోతి

# శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి

రెవిన్యూ మంత్రిగ తొలిసారి నెల్లూరుజిల్లాకు విచ్చేస్తున్న

ఈ శుభతరుణంలో ఆయనకిదే మా

## స్నేహపూర్వక స్వాగతం

— వేమారెడ్డి రామచంద్రారెడ్డి

మాజీ శాసన సభ్యుడు



వదాన్యుడు, విశాలహృదయుడు

# శ్రీ వవ్వేటి సుందరరామరెడ్డి



తుఫాను బాధితు. విరాళప్రదానోత్సవ సభలో ప్రసంగిస్తున్న సుందరరామరెడ్డి



అద్దాల మేడ హీరోలు— నాగేశ్వరరావు, రామారావుతో సుందరరామరెడ్డి

సంఘములో శ్రేష్ఠ ప్రతిష్ఠలు తెచ్చుకోవడానికి, గౌరవస్థానం చేరుకోవడానికి శ్రీమంతులైన కుటుంబాలలోనే జన్మించనక్కరలేదు. విశాల హృదయం దానగుణం వుంటే సామాన్య కుటుంబములో జన్మించినవారుకూడా ఉన్నత వ్యక్తిగా ఆదర్శప్రాయుడుగా రూపొందవచ్చునని నిరూపించిన మహావ్యక్తి శ్రీ వవ్వేటి సుందరరామిరెడ్డిగారు.

శ్రీ సుందరరామిరెడ్డిగారు నెల్లూరు జిల్లాలోని కోవూరు గ్రామంలో ఒక సామాన్య రైతుకుటుంబంలో 1926 వ సంవత్సరంలో జన్మించినారు. ఉన్నత విద్యాభ్యాసం లేకపోయినా స్వయంకృషితో పైకివచ్చి 1957 వ సంవత్సరములో హైదరాబాదులో నెల్లూరు రెడ్డిహోటల్ స్థాపించి తరువాత ఆబిడ్స్ సమీపంలో విశాలభవనమును కట్టించి అందులో "హోటల్ శ్రీదేవి"ని పెద్ద ఎత్తున ప్రారంభించినారు.

వారు ప్రజలకు చేస్తున్న ప్రశంసనీయమైన సేవలకు ఫలితంగా అనేకమంది ప్రముఖులు, సాంస్కృతిక సంస్థలు, అప్పటి స్పీకరుగారు, కొంతమంది మంత్రులు రవీంద్ర భారతిలో 17-7-1977 వ తేదీన జరిగిన షష్ఠిపూర్తి మహోత్సవ సభలో వీరిని ప్రస్తుతించి సన్మానించినారు.



టి.టి.డి. సెక్రెటరీ బి. కె. నాయుడుగారిని ఘనంగా సన్మానిస్తున్న సుందరరామరెడ్డి

శ్రీ సుందరరామిరెడ్డిగారు గొప్ప శివభక్తులుకూడా. వీరు గత 35 సంవత్సరములుగా కోటప్పకొండ దేవాలయము ట్రస్టుబోర్డుకు అధ్యక్షులుగా ఎన్నికైనారు. కొండపైకి 35 లక్షల ఖర్చుతో ఘాటురోడ్డు మంజూరు చేయించినారు.

గత నవంబరు నెలలో కోస్తా జిల్లాలలో సంభవించిన ఉప్పెన తుఫానులలో దెబ్బతిన్న ప్రజలకు సహాయం అందించడానికై వీరు ముందుకొచ్చి, పలువురు అగ్రనటుల కార్యక్రమం ఏర్పరచి "భాగ్యనగర్ తుఫాను సహాయనిధి బెనిఫిట్"గా పెద్దమొత్తం తో నిధిసమకూర్చి బాధితులకు సహాయాన్ని అందచేసిన పుణ్యశీలి—

శ్రీ సుందరరామిరెడ్డి.

—ADVT


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore (A.P.)